## ప్రతిపక్షాలను బొందపెట్టాలి

- కాంగ్రెస్‌కు ఓటడిగే హక్కులేదు..
- వాళ్లకు అధికారమిస్తే పథకాలన్నీ బంద్
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళలు

మూసాపేట (అడ్డాకుల), నవంబర్ 8 : కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని, కారు గుర్తుకు ఓటు వేసి అన్నివర్గాల వారికి మంచి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడో సారి గెలిపించుకుందామని దేవరదక్ర ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం అడ్డాకుల మండలంలోని కాటవరం, రాంచంద్రపూరం, వర్నె, ముత్యాలంపల్లి గ్రామాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వరెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీతతతఆర్‌కు మద్దతు తెలుపాలని కోరారు. ఎమ్మెల్యేకు గ్రామాల్లో ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ఓటు అడుగుతారని, వారు ఏ ఒక్కరినీ కూడా ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే మళ్లీ కరెంటు కష్టాలు వస్తాయని, రైతు బంధు బంద్ అవుతుందన్నారు. పింఛన్ తగ్గిస్తారని, కల్యాణల క్ష్మిని ఖతం చేస్తారన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. కారుగుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖరరెడ్డి, ఎంపీపీ నాగార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, సర్పం చుల సంఘం మండలాధ్యక్షుడు జయన్నగౌడ్, ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు రంగన్నగౌడ్, మాజీ ఎంపీపీ ఎల్లా గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

మక్తల్‌టౌన్, నవంబర్ 8 : రాష్ట్ర ఏర్పాటు తర్వాత తక్కువ కాలంలో ఊహించని అభివృద్ధి చేపట్టామని, ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బీజేపీ మాగనూరు మండలాధ్యక్షుడు జయానంద్‌రెడ్డి, నాయకులు బుధవారం ఎమ్మెల్యే చిట్టెం స్వగృహంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే నేరడిగం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో 18ఏండ్లుగా ప్రజలకు సేవ చేస్తున్నామని, నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గుప్తా, రైతు సమన్వయ సమితి సభ్యురాలు చిట్టెం సుచరిత, ఆశిరెడ్డి, మాగనూర్, మక్తల్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డిలతోపాటు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకులు

## బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి

కోస్గి, నవంబర్ 8 : ప్రతి కుటుం బానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మరో సారి పట్టం కట్టాలని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంక టేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కోస్గి పట్టణంలోని 15 వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీషతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యాని ఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలించాలని కాలనీ వాసులను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మ్యకల రాజేశ్, నాయకులు వెంకట్‌నర్సింహులు, నటరాజ్, వెంకటయ్య, శేఖర్, కుమ్మరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో

- ఎమ్మెల్యే చిట్టెం చొరవతో 150 పడకల దవాఖాన మంజూరు, ఫైర్ స్టేషన్ ఏర్పాటు
- గ్రామాల్లో సీసీ , బీటీ రోడ్ల నిర్మాణం
- అమరచింత, కృష్ణ మండలాల్లో కస్తూర్బా పాఠశాలల నిర్మాణం



మక్తల్ పట్టణం

మక్తల్,అక్టోబర్ 8: తెలంగాణా రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో నియోజకవర్గాలు అభివృద్ధి బాట పట్టాయి. గతంలో అరకొర నిధులతో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్న మక్తల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టారు. చాలా గ్రామాలకు బీటీ రోడ్లు, అంతర్గత రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగు పరిచారు. మున్సిపాల్టి కేంద్రాలో పా ర్కులు ఏర్పాటు చేసి పచ్చదనం పరిశుభ్రత ,ఆహాల్లాదకర వాతావర్ణం కల్పించారు. ప్రతి మండల కేంద్రంలో విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరిచారు.

### 150 పడకలకు దవాఖాన

నియోజకవర్గ కేంద్రంలో పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రస్తుతం ఉన్న 33 పడకల దవాఖాన ఏమాత్రం సరి పోక రోగులు ఇబ్బం దులు పడుతున్నారు. దీంతో ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం కేసీఆర్ సహకారంతో 150 పడకల దవాఖానను మంజూరీ చేయించారు. ఇటీవల రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు చేతుల మీదుగా పట్టణ శివారులో దవాఖాన నిర్మాణానికి భూమి పూజ చేయించారు. అలాగే కృష్ణ మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఆరోగ్య కేంద్రంలో 30 పడకల దవాఖాన ఏర్పాటు చేయడానికి భవన నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే పల్లె దావా ఖనాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి డాక్టర్లను, వైద్య సిబ్బందిని నియమించారు. మక్తల్ పట్టణంలో రూ.కోటీ 50 లక్షల వ్యయంతో సమీకృత మార్కెట్‌ను ఏర్పాటు చేశా రు. వ్యవసాయ మార్కెట్‌కు నూతనంగా రూ.70 లక్షల




వ్యయంతో కార్యాలయ భవనాలను నిర్మించారు. మండలంలో రైతులు తా ము పండించిన దాన్యాన్ని నిల్వ చేసుకోవ డానికి రుద్రసముద్రం గ్రామంలో నిర్మించిన రెండు వేర్ హౌజ్ గిడ్డంగులను ఇటీవల మంత్రి హరీశ్‌రావు చేతు మీదుగా ప్రారంభించారు.

### ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాల

నియోజకవర్గంలో మక్తల్, మాగనూర్, ఉట్కూర్, అమరచింత, కృష్ణ, ఆత్మకూర్ మండల కేంద్రాల్లో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యా అవకాశాలను మెరుగు పరిచారు. కృష్ణలో రూ.3.5 కోట్ల వ్యయంతో కస్తూర్బా గాంధీ పాఠశాల నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయి. అమరచింత మున్సిపాల్టీ పరిధిలో రూ.2 కోట్ల రూపాయల వ్యయంతో కేజీబీవీ పాఠశాల భవనాలను పూర్తి చేశారు. అలాగే ఇటీవ రూ.2.30 కోట్ల వ్యయంతో అదనపు గదులను మంజూరు చేయించారు. ప్రస్తుతం పనులు పురోతి లో ఉన్నాయి. అమరచింత మున్సిపాల్టి కేంద్రంలో రూ.5 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లను నిర్మించారు. నియోజకవర్గంలో మక్తల్, ఉట్కూర్, మాగనూర్,కృష్ణ మండల కేంధ్రాలో కస్తూర్బాగాంధీ, మక్తల్‌లో మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారు.

### గ్రామాలకు బీటీ రోడ్లు

ఊట్కూర్ మండలంలో పగిడిమారి నుంచి ఊ ట్కూర్‌కు బీటీ రోడ్డు నిర్మించారు. అలాగే నిడుగుర్తి, లక్ష్మిపల్లి, తిప్రాస్‌పల్లి నుంచి ఓబ్లా పుల్ వరకు ,తిమ్మారెడ్డి తాండ, పెద్దజట్రం, చిన్నజట్రం, మక్తల్–నారాయ ణపేట ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి చిన్న పొర్ల, పెద్దపొర్ల వరకు బీటీ రోడ్లు వేశారు. మక్తల్ మండలంలో జక్లేర్ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి 5.6 కోట్ల వ్యయంతో సామన్‌పల్లి, నుంచి కాట్రేవ్ పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మించారు. మాగనూర్ మండలంలో గురా వ్లింగంపల్లి, తాళంకేరీ, కొత్తపల్లి, వడ్వా ట్, కృష్ణ మండలంలో ముడుమాల, గుడేబళ్లూర్, చేగుంట గ్రామాలకు బీటీ రోడ్లు వేయడంతో రవాణ వ్యవస్థ మెరుగు పడింది. దీంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం



మిట్టనందిమల్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమరచింత, నవంబర్ 8: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో, తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. మక్తల్ నియోజకవర్గంలో సాగు, తాగునీటి ఇబ్బందులు తొల గించిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మిట్టనందిమల్ల సర్పంచ్ సర్వారెడ్డి, బీఆర్ఎస్‌నాయకుడు వసంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

మక్తల్ అర్బన్, నవంబర్ 8: కాంగ్రెస్ నాయకుల అబద్దాల మాటలు నమ్మి ప్రజలు మోస పోవద్దని 12వ వార్డు కౌన్సలర్ అన్వర్ అన్నారు. బుదవారం మక్తల్ పట్టణంలోని 12వ వార్డులో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేసని సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల, మైనార్టీ , బాలుర, బాలికల గురుకుల పాఠశాలల ఏర్పాటుతో పాటు రోడ్లు డ్రైనేజీలు వంటి అబివృద్ధి కార్యాక్రమాలు చేపట్టారని వివరించారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని తెలంగాణలో ఎలా అమలు చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతుబంధ, దళితబంధు వంటి పథకాలు నిలిచి పోవడంతో పాటు కరెంట్ కష్టాలు కొనితెచ్చుకున్నవారవుతామన్నారు. కార్యక్రమంలో సాధిక్, మజర్, రాధిక, అస్గర్, వసీం తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ అన్వర్‌హుసేన్

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో నరేశ్

ఆత్మకూరు, నవంబర్ 8: సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సీఈవో నరేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటా రూ. 2,203, సాధారణ రకం రూ. 2,103 చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు కొ నుగోలు కేంద్రానికి బాగా ఆర బెట్టిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ముందుగా కార్యాలయంలో పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జీరాక్స్ కాపీ అందజేసి టోకెన్ తీసుకోవాలని సూచించారు. అందులో సూచించిన తేదీ రోజు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది మాసన్న పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంకు సన్మానం

ఆత్మకూరు, నవంబర్ 8: మండలంలోని ఆరెపల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్తున్న జీహెచ్‌ఎం టి. భాస్కర్‌సింగ్‌ను బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. మండల విద్యా ధికారిగా కూడా విదులు నిర్వర్తిస్తున్న భాస్కర్ సింగ్ అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామానికి బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన ఉపా ధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.